సిద్ధాంతంలో లంక భూముల పరిశీలన

భూములను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ అంబరీష్

పెనుగొండ:మండలంలోని సిద్ధాంతంలోని గోదావరి మధ్యలో ఉన్న లంక భూములను నరసాపురం ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్ బుధవారం పరిశీలించారు. సుమారు 25 ఎకరాలకు సంబంధించి సి క్లాస్ పట్టాలు, వాటిని మార్పులు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. ఈ నేపథ్యంలో లంక భూముల్లో చేపల చెరువులు ఉన్నాయా, ఏయే పంటలు పండిస్తున్నారని అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఏ పట్టాలు ఇవ్వాలనేది చర్చ జరుగుతుందని ఆర్‌డిఒ తెలిపారు. ఆయన వెంట తహశీల్దార్ ఎన్.గురుమూర్తి రెడ్డి, ఆర్‌ఐ కిరణ్, విఆర్‌ఒ ఏసుబాబు, సచివాలయ సర్వేలు పాల్గొన్నారు.

వాయు'గండం'..!

వాతావరణ మార్పులతో వరి రైతుల్లో ఆందోళన

ముమ్మరంగా ఖరీఫ్ మాసూళ్లు

ప్రస్తుతం వర్షాలు కురిస్తే రైతులకు తీవ్ర నష్టమే

తేమశాతం సడలించి ధాన్యం కొంటేనే రైతులకు ఉపశమనం

కరువు కారణంగా మెట్టలో వేలాది ఎకరాల్లో దెబ్బతిన్న పంట

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఖరీఫ్ పంట చేతికొచ్చే సమయంలో వాయుగుండం హెచ్చరికలతో రెండు జిల్లాల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వర్షం కురిస్తే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారినట్లు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. వాయుగుండం ప్రభావంతో గాలులు, వర్షాలు కురవనున్నట్లు ప్రకటించింది. దీంతో రైతులకు కంటి మీద కునుకు లేకుండాపోయింది. ఖరీఫ్‌లో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు నాలుగు లక్షలకుపైగా ఎకరాల్లో వరి సాగు చేశారు. వర్షాకాలం నాలుగు నెలల్లో మూడు నెలలు వర్షపాతం లోటు ఏర్పడింది. దీంతో మెట్ట ప్రాంతంలోని చింతలపూడి, బుట్టాయగూడెం, కామవరపుకోట, చాట్రాయి వంటి మండలాల్లో 12 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో ఖరీఫ్ పంట దెబ్బతింది. దీంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. ప్రభుత్వం కరువు మండలాలుగా కూడా ప్రకటించలేదు. దీంతో పంటలు దెబ్బతిన్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ ఏడాది వర్షాలు సరిగా కురవకపోవడంతో డెల్టా రైతాంగం సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్నో కష్టాలకోర్చి పంటను కాపాడుకున్నారు. తీరా పంట చేతికొచ్చే తరుణంలో వాయుగుండం హెచ్చరికలు రైతులను నిలువెల్లా వణికిస్తున్నాయి. రెండు జిల్లాల్లో ఖరీఫ్ మాసూళ్లు ప్రారంభమయ్యాయి. ఏలూరు జిల్లాలో ఉంగుటూరు, భీమడోలు, దెందులూరు, పెదపాడు వంటి మండలాల్లో ఖరీఫ్ కోతలు పెద్దఎత్తున సాగుతున్నాయి. పశ్చిమలో తాడేపల్లిగూడెం వంటి పలు మండలాల్లో రైతులు ఖరీఫ్ మాసూళ్లు చేస్తున్నారు. కోత యంత్రాలతో మాసూళ్లు చేయడంతో ధాన్యం ఆరబెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. అల్పపీడన ప్రభావంతో గడిచిన రెండు, మూడు రోజులుగా వాతావరణంలో విపరీతమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఆకాశం మేఘావృతమై చలిగాలులు ఎక్కువగా వీస్తున్నాయి. పట్టపగలు సైతం చీకట్లు కమ్ముకున్నట్లు ఉంటుంది. దీంతో కోత కోసి ధాన్యం ఆరబెట్టే పరిస్థితి లేకుండాపోయింది. 17 శాతం తేమ ఉంటేనే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు చెబుతున్నారు. దీంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించే పరిస్థితి లేకుండాపోయింది. దీంతో రైతులు అయినకాడికి దళారులకు అమ్ముకుంటున్న పరిస్థితి ఉంది. ఇప్పటికే ఎకరాకు రూ.30 వేలకుపైగా రైతులు పెట్టుబడులు పెట్టారు. ఖరీఫ్‌లో పంట బాగా పండిందని, దిగుబడి ఆశాజనకంగా వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ఈ తరుణంలో వాయుగుండం హెచ్చరికలతో రైతులకు ఏం చేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. వర్షాలు కురిస్తే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది. తేమ నిబంధనలు సడలించి వేగంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తే రైతులకు కొంత ఊరట లభించే అవకాశం ఉంది. అయితే ప్రభుత్వం అటువైపు ఏమాత్రం ఆలోచించని పరిస్థితి ఉంది. దీంతో కోత కోయాలా, వద్దా అనే డైలమాలో రైతులు నలిగిపోతున్నారు. కోత కోయకపోతే గాలులకు నేలకొరిగి ఇంకా ఎక్కువ నష్టం వస్తుందని అన్నదాత భయపడుతున్నాడు. కోత కోస్తే ధాన్యం ఆరబెట్టే పరిస్థితి లేదని ఆవేదనకు గురవుతున్నాడు. గత రబీ సీజన్‌లో వర్షాలు పడటంతో జిల్లాలోని రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ధాన్యం విక్రయించేందుకు నానా యాతన పడ్డారు. వాయుగుండం ప్రభావం నుంచి రైతులు గట్టెక్కుతారో లేదో చూడాల్సి ఉంది.

మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి సత్యనారాయణ

దాళ్వాలో ప్రతి ఎకరాకూ నీరు

మార్చి 31న కాల్వల మూసివేత

15 నాటికి నారుమడులు సిద్ధం చేసుకోవాలి

జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - భీమవరం

దాళ్వాలో ప్రతి ఎకరాకూ పూర్తిస్థాయిలో సాగునీటిని అందిస్తామని, దీనికి అవసరమైన ప్రణాళిక రూపొందించామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం సాయంత్రం జిల్లా నీటిపారుదల సలహా మండలి, వ్యవసాయ సలహా మండలి సంయుక్త సమావేశం కలెక్టర్ పి.ప్రశాంతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టు మాట్లాడుతూ ఈసారి వర్షాలు తక్కువగా కురవడం, గోదావరిలో నీటి లభ్యత తక్కువగా ఉన్న కారణంగా రబీ సాగుకు నీటి కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. వచ్చే మార్చి 31న కాల్వలు మూసివేస్తారన్నారు. ప్రతి రైతూ నారుమళ్లను డిసెంబరు 15 నాటికి పూర్తి చేయాలని సూచించారు. నారుమళ్లు జాప్యం చేస్తే జిల్లాలో సాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. పోలవరం నుండి 12 టిఎంసిలు, సీలేరు నుండి 30 టిఎంసిలు విడుదలైనా కొంత మొత్తం సాగునీటి ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. సీలేరు నుండి పది, పోలవరం నుండి పది టిఎంసిలు అదనంగా పొందేందుకు తీర్మానించామని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అదనపు సాగునీటి కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు ఎర్రకాలువ ప్రాజెక్టు నుంచి అదనపు నీరు విడుదల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించినప్పుడు ప్రభుత్వం నుంచి వచ్చిన మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాల్వల అభివృద్ధి పనులకు సంబంధించి బండ్ నిర్మాణం, స్లూయిస్ నిర్మాణం తదితర పనుల్లో ముఖ్యమైనవి ఎంపిక చేసుకుని వాటికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉంగుటూరు ఎంఎల్‌ఎ వాసుబాబు మాట్లాడుతూ తన నియోజవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో శివారు భూములకు సాగునీటి ఇబ్బంది ఉంటోందని, అది లేకుండా చూడాలని కోరారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కైకాల శ్రీనివాసరావు, సభ్యుడు కొట్టి కుటుంబరావు, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి, డిప్యూటీ ట్రెయినీ కలెక్టర్ కానాల సంగీత్‌మాధుర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భీమవరం : విజయవాడలో ప్రదర్శన చేస్తున్న సిపిఎం జిల్లా నాయకత్వం, కార్మిక వర్గం

ఆకివీడు నుండి ప్రజా రక్షణ భేరికి తరలిన కార్యకర్తలు

'ప్రజారక్షణ భేరి'కి తరలిన జనం

వేలాది మంది విజయవాడకు పయనం

ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

ప్రజాశక్తి - భీమవరం, యంత్రాంగం

అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం చేపట్టిన ప్రజారక్షణ భేరి ముగింపులో భాగంగా విజయవాడలో చేపట్టిన మహా ప్రదర్శన, బహిరంగ సభకు జిల్లా ప్రజానీకం వేలాదిగా తరలివెళ్లారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 70 వాహనాల్లో సుమారు ఏడు వేల మంది బుధవారం బహిరంగ సభలో పాల్గొన్నారు. నెల రోజులుగా సిపిఎం ప్రజా సమస్యలపై విస్తృత ప్రచారం చేసింది. జిల్లాలో ఆరు పట్టణాలు, 20 మండలాలు, 400 గ్రామాల్లో విస్తృతంగా ప్రజాప్రణాళిక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించారు. దీనిలో భాగంగా విజయవాడ బహిరంగ సభకు జిల్లా నుంచి కార్మికులు, స్కీమ్ వర్కర్లు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, సిపిఎం నేతలు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడారు. విజయవాడలో జరుగుతున్న ప్రజా రక్షణ భేరి బహిరంగ సభకు జిల్లా నుంచి ఏడు వేల మంది హాజరయ్యారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ధరలు తగ్గిస్తానని చెప్పి నిత్యావసర వస్తువుల ధరలను రోజురోజుకూ పెంచుతూ పోతోందన్నారు. రాష్ట్రానికి, ప్రజలకు తీరని అన్యాయం చేసిందన్నారు. బిజెపికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఈ సభ ద్వారా తెలియజేయడానికి పూనుకున్నామన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి పెద్దసంఖ్యలో జనం ప్రత్యేక బస్సులు, వ్యాన్లు, లారీలతోపాటు రైళ్లపై విజయవాడ బయల్దేరి వెళ్లారు.

ఆచంట : విజయవాడలో కోలాటంలో పాల్గొన్న శ్రామిక మహిళలు

వికలాంగుల పట్ల ప్రేమ చూపాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

వికలాంగుల పట్ల జాలి చూపడం కాదని, ప్రేమ, ఆప్యాయతలు పంచాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం స్థానిక గాలి రామయ్య మున్సిపల్ స్కూల్లోని భవిత కేంద్రంలో జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రూ.26 లక్షల వ్యయంతో 86 మంది వికలాంగ విద్యార్థులకు 86 ట్యాబ్‌లను కలెక్టరు అందజేశారు. విద్యార్థులతో జిల్లా కలెక్టరు కాసేపు ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ట్యాబ్‌ల్లో ఇన్‌స్టాల్ చేసిన 23 యాప్‌లను అంధ, వినికిడి లోపం ఉన్న విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ ట్యాబ్‌లు వినియోగించుకునేలా ప్రతి ఒక్కరికీ శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. సమగ్ర శిక్షణ ద్వారా విద్యార్థులకు ప్రత్యేక అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోందని, ఉపాధ్యాయులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు మంచి ప్రోత్సాహం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ, సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త పి.శ్యాంసుందర్, తహశీల్దార్ వై.రవికుమార్, జిల్లా సయిత సమన్వయ కర్త సిహెచ్ ఎస్‌వి సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న కలెక్టర్ ప్రశాంతి

పాలకొల్లులో హైడ్రామా..!

ఎంఎల్‌ఎ నిమ్మల ఇంటిని చుట్టుముట్టిన పోలీసులు

టిడ్కో ఇళ్ల వద్దకు బయల్దేరిన వైసిపి ఇన్‌ఛార్జి గోపీని అడ్డగించిన ఖాకీలు

అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఎల్‌ఎ నిమ్మల అరెస్టు

నిరసన తెలుపుతున్న అంగర, నేతలు

ప్రజాశక్తి - పాలకొల్లు

అర్హులైన పేదలకు టిడ్కో ఇళ్లు వెంటనే ఉచితంగా అందజేయాలని కోరుతూ టిడిపి ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు టిడ్కో ఇళ్ల వద్ద తలపెట్టిన వంటావార్పు కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎంఎల్‌ఎ ఇంటిని బుధవారం తెల్లవారుజామునే పోలీసులు పెద్దసంఖ్యలో చుట్టుముట్టారు. దీంతో టిడిపి శ్రేణులు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకుని పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఉదయం పది గంటల సమయంలో ఎంఎల్‌ఎ ఇంటి వద్దకు బయల్దేరిన మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌రావును పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో టిడిపి, జనసేన శ్రేణులు ఎంఎల్‌ఎ ఇంటి వద్ద నుంచి పూలపల్లి టర్నింగ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్తుండటం, ఉదయం నుంచి ఎంఎల్‌ఎ ఇంటి నుంచి బయటికి రాకపోవడంతో పోలీసు అధికారులు అప్రమత్తమయ్యారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు పూలపల్లి టర్నింగ్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యక్షమై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సమాచారం తెలియగానే పోలీసు బలగాలు పెద్దసంఖ్యలో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఎంఎల్‌ఎను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించాయి. దీంతో టిడిపి శ్రేణులకు, పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. తీవ్ర ఉద్రిక్తతల నడుమ పోలీసులు ఎంఎల్‌ఎ నిమ్మలను అదుపులోకి తీసుకుని భీమవరం వైపు తీసుకెళ్లారు. దీంతో టిడిపి, జనసేన శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన తెలిపారు. అదే క్రమంలో ఎంఎల్‌ఎకు సంఘీభావంగా టిడ్కో ఇళ్ల వద్ద మహిళలు ఆందోళన చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఎంఎల్‌ఎను పోలీసులు లంకలకోడేరు, ఆలమూరు మీదుగా పెనుగొండ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎట్టకేలకు సాయంత్రం ఐదు గంటల సమయంలో పోలీసులు ఆయనను విడుదల చేయడంతో టిడిపి శ్రేణులు ఆందోళన విరమించాయి.


ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న గుడాల గోపి

వైసిపి శ్రేణులను అడ్డుకున్న పోలీసులు

టిడ్కో ఇళ్ల వద్ద వంటావార్పు కార్యక్రమానికి టిడిపి పిలుపునివ్వడంతో దానికి పోటీగా టిడ్కో ఇళ్ల వద్దే సభ నిర్వహించేందుకు వైసిపి సన్నద్ధమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వైసిపి నియోజకవర్గ కార్యాలయం నుంచి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ నేతృత్వాన ఆ పార్టీ కార్యకర్తలు బుధవారం ఉదయం పది గంటల సమయంలో టిడ్కో ఇళ్ల వద్దకు బయల్దేరారు. వీరిని అక్కడే పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో గుడాల గోపీ సొమ్మసిల్లిపోవడంతో ఆయనను ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. నరసాపురం డిఎస్‌పి మనోహరాచారి ఆధ్వర్యాన పాలకొల్లు పట్టణ, రూరల్ సిఐలు కె.సతీష్, రాంబాబు, పట్టణ ఎస్‌ఐలు బాదం శ్రీనివాస్, ముత్యాలరావు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సిఐలు, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

కులగణనను పక్కాగా రూపొందించాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ రామ్‌సుందర్ రెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న జెసి రామ్ సుందర్‌రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

నవంగ్ర కుల గణనను పక్కాగా రూపొందించాలని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ సమగ్ర కుల గణనను పక్కగా తయారు చేసేందుకు అవసరమైన కార్యాచరణపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర కుల గణన సర్వే ఈ నెల 27వ తేదీ నుంచి డిసెంబరు 10వ తేదీలోగా పూర్తి చేయాల్సి ఉందని, జిల్లాలో డిసెంబరు 3వ తేదీలోపు పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించుకుని పని చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న 5,830 మంది సిబ్బందితో పాటు, 9,600 మంది వాలంటీర్లు సేవలు వినియోగించుకోవాలన్నారు. టోల్ ఫ్రీ నంబరుతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. అన్ని వర్గాల్లోని నిరుపేదలకు సామాజిక, సాధికారత సురక్షను కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమగ్ర కులగణన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లాలో వెనుకబడిన తరగతులు, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలతో పాటు అన్ని వర్గాల్లోని పేదలకు విద్య, సంక్షేమం, నివాసం వంటి అంశాల్లో ప్రాధాన్యత కల్పించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి కుల గణన ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్నారు. సమావేశంలో ఇన్‌ఛార్జి జిల్లా సహకార శాఖ అధికారి కెసిహెచ్ అప్పారావు, సిపిఒ కె.శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె.మల్లికార్జునరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి జి.గణపతిరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శోభారాణి పాల్గొన్నారు.

గురుకులం బ్యాండ్‌కు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పెదతాడేపల్లిలోని అంబేద్కర్ గురుకులం బ్యాండ్‌కు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం లభించిందని ప్రిన్సిపల్ బి.రాజారావు తెలిపారు. బుధవారం అన్నమయ్య జిల్లాలోని ఎస్‌విబిడి హైస్కూల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో కర్నూలు జిల్లా నుంచి మాంటిస్సోరి స్కూలు బ్యాండ్, తిరుపతి జిల్లా నుంచి కెవివి స్కూల్ బ్యాండ్, రాయచోటి నుంచి విఆర్ స్కూల్ బ్యాండ్, విశాఖపట్నం జిల్లా నుంచి కెవిపి స్కూల్ బ్యాండ్, పశ్చిమగోదావరి జిల్లా నుండి పెదతాడేపల్లి బిఆర్ అంబేద్కర్ గురుకులం బ్యాండ్ పాల్గొన్నాయని తెలిపారు. వీటిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన బిఆర్ అంబేద్కర్ గురుకులం బ్యాండ్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని, డిసెంబర్ 3వ తేదీన కేరళలోని త్రివేండ్రంలో జరిగే జోనల్‌స్థాయి పోటీల్లో పాల్గొంటుందని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, నోడల్ ఆఫీసర్ భానుమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ప్రతిభ కనబర్చిన పెదతాడేపల్లి అంబేద్కర్ గురుకులం విద్యార్థులు

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ తెలిపారు. మండలంలోని మాధవరం జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన సుమారు 20 మంది వైద్య నిపుణులు సేవలందించారు. మాధవరం పిహెచ్‌సి పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఎక్స్‌రే, ఇసిజి, ఎకో, కేన్సర్‌ను నిర్ధారించే మెమోగ్రఫీ, పాప్స్ మీయర్ వంటి అత్యంత ఖరీదైన పరీక్షలను ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రజలతో మాట్లాడారు. వైద్య సేవలందిస్తున్న డాక్టర్లు, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. పట్టణంలోని నాలుగు అర్బన్ హెల్త్ సెంటర్లు, తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలంలోని నాలుగు పిహెచ్‌సిలు కలిపి మొత్తం ఎనిమిది క్యాంపులకు గాను ఇది ఏడోదని, ఎనిమిదో క్యాంపు ఈ నెల 17వ తేదీన తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో నియోజవర్గ స్థాయిలో సూపర్ స్పెషాలిటీ డాక్టర్లతో నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్‌లు, కొత్తగా 108, 104 వాహనాలు, ఫ్యామిలీ డాక్టర్ వంటి వినూత్న పథకాలతో పాటు జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్యంపై ప్రజలకు భరోసా ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, కొమ్ముగూడెం సొసైటీ ఛైర్మన్ వెలిశెట్టి నరేంద్ర కుమార్, ఆర్‌డిఒ కె.చెన్నయ్య ప్రసంగించారు. జెడ్‌పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఎంపిపి పి.శేషులత, ఎంపిడిఒ విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు

వాసుదేవ్ ఆచార్య మృతి తీరని లోటు

ప్రజాశక్తి - తణుకు రూరల్

సిపిఎం సీనియర్ నాయకులు, కేంద్ర కమిటీ సభ్యులు వాసుదేవ్ ఆచార్యకు ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు నివాళులర్పించారు. స్థానిక ఎల్ఐసి కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన సభలో జోనల్ జనరల్ సెక్రటరీ పి.ఎల్.నరసింహారావు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియాకు అఖిలభారత వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్న వాసుదేవ్ ఆచార్య మృతి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ అధ్యక్షులు సలాది ఉదయభాస్కరరావు, కార్యదర్శి మడిచర్ల రవి రామకృష్ణ, ట్రెజరర్ ప్రసాద్, సీనియర్ ఏజెంట్లు సత్యనారాయణ, గిరి, సత్తిరాజు, సుందరం, జానకిరామ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా చదరంగం పోటీలు

ప్రజాశక్తి - గణపవరం

క్రీడా రంగం అభివృద్ధికి సిఎం జగన్ కృషి చేస్తున్నారని ఎంఎల్ఎ శ్రీనివాసరావు(వాసుబాబు) అన్నారు. గణపవరం డిగ్రీ కాలేజీలో జరుగుతున్న చదరంగం పోటీలను రెండో రోజు బుధవారం వాసుబాబు ప్రారంభించి మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి చదరంగం పోటీలను ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు చదరంగంపై కూడా ఆసక్తి పెంచుకోవాలన్నారు. చదరంగం ఆడటం వల్ల మెదడు చురుకుగా పని చేస్తుందన్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి, వైస్ ప్రిన్సిపల్ వై.మధురాజు, గణపవరం సర్పంచి మూరా అలంకారం, కాలేజీ లెక్చరర్లు పాల్గొన్నారు.

నత్తా రామేశ్వరంలో అపారిశుధ్యం

ప్రజాశక్తి - పెనుమంట్ర

కార్తీక మాసం ప్రారంభం కావడంతో మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన నత్తా రామేశ్వరం, జుత్తిగ శైవక్షేత్రాలను యాత్రికులు సందర్శిస్తుంటారు. నత్తా రామేశ్వరం శివాలయంలో పారిశుధ్యంపై దృష్టి సారించడంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీధర్ విఫలమయ్యారని యాత్రికులు విమర్శిస్తున్నారు. సెలయేరులో నీరు శుభ్రపరచలేదని, మరుగుదొడ్ల పరిసరాల్లో అపరిశుభ్రత నెలకొందని యాత్రికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

7 లోపు ఓటరు నమోదు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పెనుమంట్ర

డిసెంబర్ 7వ తేదీలోపు ఓటర్ నమోదు పూర్తి చేయాలని బిఎల్ఒలకు డిప్యూటీ తహశీల్దార్ ఏలియమ్మ సూచించారు. తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఒ, విఆర్ఎ, అంగన్‌వాడీ, వెల్ఫేర్ అసిస్టెంట్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ (బిఎల్ఒ)లకు ఓటర్ నమోదు సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ ఏలియమ్మ మాట్లాడుతూ 205 డబల్ ఎంట్రీ (డిఎస్ఇ)లను వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమం కూడా వేగవంతం చేయాలని సూచించారు.

ఘనంగా బిర్సా ముండా జయంతి

తాడేపల్లిగూడెం : గిరిజనుల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం శ్వేత జాతీయులను ఎదిరించి పోరాడిన మహోన్నత వ్యక్తి బిర్సా ముండా అని నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్‌శంకర్‌రెడ్డి కొనియాడారు. సంస్థ ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి దినేష్‌శంకర్‌రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారి వలసవాదంపై తిరుగుబాటు చేసి తెల్లదొరలకు కంటి మీద కునుకు లేకుండా చేసిన ఆదివాసీ నాయకుడు బిర్సా ముండా గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. డీన్ అకాడమిక్ డాక్టర్ కురుమయ్య మాట్లాడుతూ ఆంగ్లేయుల దోపిడీ వ్యవస్థ నుంచి ముండా జాతిని కాపాడటానికి, అడవి మీద ఆధారపడే ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమాలు చేసిన ఘనత బిర్సా ముండాకే దక్కుతుందని కొనియాడారు. తొలుత బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గుడిమెట్ల రామారెడ్డి, రీడర్స్ ఫోరమ్ కమిటీ అధ్యక్షులు చిర్ల శ్రీనివాసరెడ్డి, మానవత అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, రోటరీ అధ్యక్షులు గుడిమెట్ల లక్ష్మణ్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ప్రజాశక్తి - ఉండి

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విశ్రాంత ఉపాధ్యాయులు పి.శ్యామలరావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఉండి, యండగండి శాఖ గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పి.శ్యామలరావు, చెరుకువాడ రవికుమార్ హాజరయ్యారు. గ్రంథాలయ అధికారులు జక్కంపూడి కృష్ణమూర్తి, ఎస్‌కెహెచ్.రామకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యండగండి పంచాయతీ కార్యదర్శి కాశీపట్నం పవన్‌కుమార్ పాల్గొన్నారు.

గణపవరం : మాదక ద్రవ్యాలు యువత దూరంగా ఉండాలని గణపవరం తహశీల్దార్ పి.లక్ష్మి అన్నారు. పిప్పర గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన ప్రారంభించి మాదకద్రవ్యాలపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

పెనుమంట్ర : మానవత, రోటరీ సంస్థల మార్టేరు శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథాలయ అధికారి పివిఎస్.కుమార్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

పాలకోడేరు : మండలంలోని గొల్లలకోడేరు గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఒ పివిఎస్.నాగరాజు హాజరై మాట్లాడారు.

పాలకొల్లు : పాలకొల్లు దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వారోత్సవాల్లో ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జూలియా, ప్రసన్న, శిరీష పాల్గొన్నారు.

ఘనంగా అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలను కొమ్ముగూడెం విశాల సహకార సంఘంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ రామదాసు, రాష్ట్ర సహకార యూనియన్ ప్రతినిధి, డిప్యూటీ రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు పాల్గొని పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సంఘ చైర్ పర్సన్ వెలిశెట్టి నరేంద్రకుమార్, సిఇఒ సిహెచ్.కృష్ణశర్మ మాట్లాడారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

ఇళ్ల స్థలాల పట్టాలు అందజేత

ప్రజాశక్తి - గణపవరం

మండలంలోని జల్లి కాకినాడకు చెందిన 15 మంది అర్హులకు ఎంఎల్ఎ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) బుధవారం ఇళ్ల స్థలాల పట్టాలు అందించారు. ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో వీటిని అందించారు.

ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలి : ఎంపిపి చంటిరాజు

ప్రజాశక్తి - పాలకోడేరు

పాలకోడేరు : బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపిపి

రానున్న రోజుల్లో ఎన్నికలే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పని చేయాలని ఎంపిపి భూపతిరాజు సత్యనారాయణరాజు (చంటి రాజు) అన్నారు. మండలంలోని వేండ్ర గ్రామంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఎంపిపి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ఎంపిపి ఆవిష్కరించి వైసిపి జెండాను ఎగరవేశారు. అనంతరం గ్రామ సర్పంచి కడలి నాగేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎంపిపి చంటిరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూపతిరాజు వంశీకృష్ణంరాజు, బొల్లా శ్రీనివాస్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నాగేంద్రకుమార్, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి పోలయ్య, ఎంపిటిసి సభ్యులు పాల జ్యోతి, సోడదాసి నరేష్, ఆదాడ లక్ష్మీతులసి, కాటూరి శాంతకుమారి, సర్పంచులు జంగం సూరిబాబు, చింతపల్లి చిన్న పాల్గొన్నారు.

పెనుమంట్ర : పెనుమంట్ర-2 సచివాలయంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం గ్రామ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి తాడిపర్తి ప్రియాంక మాట్లాడారు.

ఆచంట : కొడమంచిలి రైతు కమ్యూనిటీ హాలులో సచివాలయం-1 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్ మాట్లాడుతూ సామాజిక సాధికారత లక్ష్యంగా అన్ని వర్గాల వారికి వైసిపి సమన్యాయం చేస్తుందన్నారు.

పోడూరు : మండలంలోని కవిటం సచివాలయం-1 పరిధిలో గ్రామ సర్పంచి చుట్టుగుళ్ల పూర్ణిమ అధ్యక్షతన రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎంపిపి సుమంగళి సాగర్, సర్పంచి పూర్ణిమ, సొసైటీ ఛైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి వైసిపి జెండా ఆవిష్కరించారు.

ఉండి : మండలంలోని కలిసిపూడిలో సర్పంచి జానకిశ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి ఇందుకూరి శ్రీహరినారాయణరాజు మాట్లాడారు.

విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ

గణపవరం : గణపవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో కళ్లజోళ్లు అవసరమని గుర్తించిన 24 మంది విద్యార్థులకు బుధవారం వాటిని అందించారు. ఉంగుటూరు మార్కెట్ వైస్ ఛైర్మన్ గాదిరాజు ఈశ్వర్‌రాజు, వైసిపి నాయకులు చనుమూరి శివప్రసాద్ నాగేంద్రబాబు అందించారు.

రైతులు నష్టపోయినా అడగలేని పరిస్థితి : పితాని

పెనుమంట్ర : ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు నష్టం వచ్చినా ఎవరూ నోరు విప్పి అడగలేని పరిస్థితి ఏర్పడిందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు పితాని సత్యనారాయణ విమర్శించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆలమూరు, కొయ్యేటిపాడు గ్రామాల్లో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో బుధవారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు కర్రి అయ్యప్పరెడ్డి, ఉపాధ్యక్షుడు తేతలి రామారెడ్డి, ప్రధాన కార్యదర్శి పరమేశ్వరరావు, తెలుగు యువ నాయకుడు సూర్రెడ్డి దుర్గారావు, బిసి సెల్ నాయకుడు కడలి ఏడుకొండలు పాల్గొన్నారు.

'రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం'

తణుకు : రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుందని మాజీ ఎంఎల్ఎ రాధాకృష్ణ, జనసేన ఇన్‌ఛార్జి రామచంద్రరావు అన్నారు. స్థానిక కాకతీయ కళ్యాణ మండపంలో టిడిపి, జనసేన ముఖ్య నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఈ కూటమి నిర్దేశించిన విధంగా నియోజవర్గంలో కలిసి పని చేసేందుకు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.

17న బిసి సదస్సు జయప్రదానికి పిలుపు

భీమవరం రూరల్ : ఈ నెల 17వ తేదీన తణుకు పట్టణం కమ్మ కమ్యూనిటీ హాలులో నిర్వహించనున్న నరసాపురం పార్లమెంట్ బిసి సదస్సును జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. చంద్రిక మినీ ఫంక్షన్ హాలులో బుధవారం నిర్వహించిన బిసి ముఖ్య నాయకుల సమావేశంలో వేండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు జగన్ బిసిలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను విస్మరించారన్నారు. జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి, భీమవరం పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ బిసిలకు కులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తానన్న సిఎం జగన్ తాను ఇచ్చిన మాటను తప్పారన్నారు.

మొగల్తూరులో మండలస్థాయి క్రీడాపోటీలు

ప్రజాశక్తి - మొగల్తూరు

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కెపి.పాలెంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలో వీరసీతారామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా బుధవారం మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ శామ్యూల్‌జాన్, సర్పంచి కడలి సోంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెవిఎల్ ఎన్.మూర్తి, ఆ సంస్థ ఛైర్మన్ బర్రె కృష్ణమోహన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - యలమంచిలి

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన ఘటన చించినాడ హైవేపై బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చించినాడ గ్రామానికి చెందిన బర్రె లక్ష్మమ్మ (80) ఇంటింటా ఎండు చేపలు, రొయ్యలు విక్రయిస్తూ జీవనోపాధిని పొందుతుంది. రోజు మాదిరిగానే బుధవారం కూడా గ్రామంలో విక్రయించి ఇంటికి బయలుదేరింది. స్థానిక ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద హైవేను దాడుతుండగా కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలైన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. లక్ష్మమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
గ్లేవియర్ నగర్ బ్రాంచ్ (కోడ్ నెం.1547)
గ్లేవియర్ నగర్, ఏలూరు-534007, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్
☎ (08812) 231009/251009, ఇ-మెయిల్: iob1547@iob.in

(అపెండెక్ - IV) రూల్ నెం.8(1) స్థిరాస్తి కొరకు తేది : 10.11.2023

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీతలు/ తనఖాదారులు : (1) శ్రీ చెంపటి రామరాజు, s/o సిహెచ్. నరసింహారాజు**, డోరు నెం.10-7, కొవ్వలి గ్రామం, దెందులూరు మండలం, ఏలూరు జిల్లా, పిన్-534 432 మరియు **(2) శ్రీ చెంపటి రామకృష్ణంరాజు s/o.శ్రీ చెంపటి రామరాజు**, డోరు నెం.10-7, కొవ్వలి గ్రామం, దెందులూరు మండలం, ఏలూరు జిల్లా, పిన్-534 432 (తనఖాదారు) వారు తేది : 24.04.2023 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.74,80,437/- (అక్షరాలా డెబ్బై నాలుగు లక్షల ఎనభై వేల నాలుగు వందల ముప్పై ఏడు రూపాయలు)** + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు సదరు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.24.04.2023న** డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్ము చెల్లించుటలో విఫలమై నందున, దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని తేది : **10.11.2023న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా ఋణగ్రహీతలు చెల్లించవలసిన బకాయి మొత్తం తేది : 24.04.2023 నాటి **రూ.74,80,437/-లు+** తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఋణగ్రహీతలు చెల్లించవలసిన బకాయి **మొత్తం స్వాధీనత నోటీసు తేది నాటికి రూ.80,58,766.70+** తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** వారికి ఛార్జీకి లోబడి ఉంటాయి.

సెక్షన్13, సబ్-సెక్షన్(8) చట్టప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు : (1) శ్రీ చెంపటి రామరాజు s/o. నరసింహారాజు పేరున గల ఆస్తి : ఏలూరు జిల్లా, వట్లూరు సబ్-డి, పెదపాడు మండలం, వట్లూరు గ్రామ పంచాయితీ, వట్లూరు గ్రామం, ఆర్.యస్.నెం.188లో 201.6.0 చదరపు గజాలలో ఉన్న ఖాళీ స్థలం.
తూర్పు : పిల్లి మల్లిఖార్జునరావు గారి ఆస్తి అ.33.0లు, దక్షిణం : టి.ప్రసాద్ గారు ఇతరులకు విక్రయించిన ఆస్తి అ.55.0లు, పడమర : 24 అడుగులు వెడల్పున గల రోడ్డు అ.33.0లు, ఉత్తరం : యీ సర్వే నెంబరులో పిల్లి నాగ అనూష గారి తాలూకు ఆస్తి అ.55.0లు

(2) శ్రీ చెంపటి రామరాజు s/o. నరసింహారాజు పేరున గల ఆస్తి : ఏలూరు జిల్లా, భీమడోలు సబ్-డి, భీమడోలుమండలం, పూళ్ళ గ్రామ పంచాయితీ, ఎమ్.ఎమ్.పురం గ్రామం, ఆర్.యస్.నెం.1364/1లో య.4-76ట్లు చేపల చెరువు భూమి : తూర్పు : ఇరిగేషన్ ఛానల్, దక్షిణం : ఇరిగేషన్ ఛానల్, పడమర : ఇరిగేషన్ ఛానల్, ఉత్తరం : దేవుని మాన్యం.

(3) శ్రీ చెంపటి రామకృష్ణంరాజు s/o. రామరాజు పేరున గల ఆస్తి : ఏలూరు జిల్లా, భీమడోలు సబ్-డి, భీమడోలుమండలం, పూళ్ళ గ్రామ పంచాయితీ, ఎమ్.ఎమ్.పురం గ్రామం, ఆర్.యస్.నెం.1326లో య.2-10ట్లు చేపల చెరువు భూమి : తూర్పు : ఇరిగేషన్ ఛానల్, దక్షిణం : చెంపటి రామకృష్ణంరాజు గారి భూమి, పడమర : వెంకటేశు గారి భూమి, ఉత్తరం : చెంపటి రామకృష్ణంరాజు గారి భూమి.

తేది : 10.11.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఏలూరు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

పేరు మార్పు

పశ్చిమగోదావరి జిల్లా, ఇరగవరం మండలం, పేకేరు గ్రామానికి చెందిన కలిశెట్టి లక్ష్మణరావు పాస్‌పోర్టు నెం. **V8726931** లో పేరు తప్పు పడినది. **KALISETTI LAKSHMANA RAO** బదులు **KALISETTI LASHMAN RAO** అని పడినది గమనించగలరు.

అడ్రస్:
కలిశెట్టి లక్ష్మణరావు
S/o. దుర్గారావు
డోర్ నెంబర్: 4-42బి, శ్రీరామ నగర్
పేకేరు గ్రామం, ఇరగవరం మండలం
పశ్చిమగోదావరి జిల్లా - 534320
సెల్: 96667 16393

In the Court of the Hon'ble VIIth Addl. District Judge Cum Family Court, Eluru
M.V.O.P. 305/2021

Between:
Dasari Ramana ...Petitioner
AND
Nalla Prabhakar and Others ...Respondents

Respondent-1: Nalla Prabhakar, S/o. Ganesh, R/o. 30-10-21, Western Street, Eluru, W.G.Dist.,

Respondent-2: Jamavula Sudhakar, S/o. Chalapathi Rao, R/o. 3C-17-1017, Padamara Street, Eluru, W.G.Dist.,

పై నెంబర్ M.V.O.P. లో రెస్పాండెంట్స్ 1 మరియు 2 అయిన మీరు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు ఎన్నిసార్లు పంపినా మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు వాదన నిమిత్తం **ది. 27-11-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.వి.కృష్ణారెడ్డి, అడ్వకేట్
ఏలూరు, సెల్: 9848689999

In the Court of the Addl. Senior Civil Judge, Eluru
E.P. No. 33/2021
O.S. No. 257/2014

Between:
Mungara George ...DHr
AND
Daggumalli Deveedu Raju and Others ...JDrs

వేలం ప్రకటన

పై నెంబరు గల E.P. No. 33/2021 గ్రంథములో ఈక్రింది తెలిపిన EP Schedule దాఖల ప్రోపర్టీని శ్రీ కోర్టు వారు **ది. 4-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** వేలం వేయబడును. కావున ఆసక్తి కలవారు అనగా వేలంలో పాల్గొనదలచినవారు ఆధార్ కార్డు ఒరిజినల్ మరియు జిరాక్స్ 1/4 వంతు అమౌంట్‌తో పై తెలిపిన కోర్టు ఎదుట హాజరు కావలెను.

SCHEDULE

West Godavari District, Eluru Sub Registry, Eluru Mandal, Pydichintapadu (V), Survey No. 91, an extent of 100 sq.yards of site and RCC building therein bearing D.No. 1-105, within the following boundaries.
EAST: House site of Daggumilli Chakradhara Rao alias Chakra Rao. **NORTH:** Lane. **WEST:** House site of Daggumalli Peetraju. **SOUTH:** House site of Pallem Nagabhushanam.

DHr Value: Rs. 10,00,000-00
Amin Value: Rs. 6,00,000-00

GOTTUMUKKALA RONALD RAJU
Advocate, High Court of AP/TS
State President
United Lawyer's Front of A.P.
Eluru, Dt: 6-11-2023

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 591/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Thonta Parvathi and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. తొంట పార్వతి, W/o. నాగేశ్వరరావు, హిందువు, స్త్రీ, 50 సం॥లు, డో.నెం. 22-5-6, పాలకొల్లు.
2. వేముల యర్రియ్య, S/o. సూరన్న, హిందువు, పురుషుడు, 55 సం॥లు, డో.నెం. 10-22/1, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku-534211

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.ఏ. నెం. 125/2022 ఇన్
ఈ.పి. నెం. 48/2018 ఇన్
ఓ.ఎస్. నెం. 8/2011

బిట్వీన్:
నున్న వెంకట శ్రీదేవి -డి. హెచ్.ఆర్
మరియు
1. గుణ్ణం భాగ్యలక్ష్మి (డైడ్) -జె.డి.ఆర్

ప్రపోజ్డు పార్టీలు:
1) పువ్వాడ సత్యనారాయణ, వేల్పూరు గ్రామం.
2) పువ్వాడ సురేష్, తండ్రి: సత్యనారాయణ, వేల్పూరు గ్రామం.

డి.హెచ్.ఆర్. తరపున దాఖలు చేసిన పేపరు ప్రకటన

పై నెంబరు వారెంట్ గ్రంధంలో జె.డి.ఆర్. (ప్రపోజ్డు పార్టీలు) అయిన మీకు పై పిటీషన్‌లో నోటీసులు శ్రీ కోర్టు ద్వారా మరియు రిజిస్టర్డు పోస్టు ద్వారా పలుమార్లు పంపించిననూ అవి మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 24-11-2023వ సం॥రం తేదీన ఉదయం 10.30 గం॥ ని॥లకు** హాజరు కావలెను. మీరు స్వయంగా కానీ, మీ తరపు ప్లీడరు గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియ పర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు అని మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇవటూరి కిషోర్
తణుకు డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్
తేది:12-11-2023 సెల్: 9848544550

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 189/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Pajjuri Himabindu and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. పజ్జూరి హిమబిందు, W/o. వెంకటేశ్వరరావు, హిందువు, స్త్రీ, 35 సం॥లు, డో.నెం. 22-5-12, పాలకొల్లు.
2. వేముల సత్యవతి, W/o. ప్రసాద్, హిందువు, స్త్రీ, 50 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku-534211

In the Court of tha Ist Additional Junior Civil Judge, Tanuku
O.S. No. 334/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Vemula Rajya Lakshmi and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. వేముల రాజ్యలక్ష్మి, W/o. కృష్ణమూర్తి, హిందువు, స్త్రీ, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. వేముల సుబ్బలక్ష్మి, W/o. చిరంజీవి, హిందువు, స్త్రీ, బి.సి. ట్యాంకు వీధి, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా, మీరు **ది. 17-11-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనలవసినదిగాను, అట్లు కాని యెడల మీ పై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చుడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku-534211

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 561/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Tanuku
AND
Defendants:
Arepalli Suseela and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. ఆరేపల్లి సుశీల, W/o. ప్రకాశరావు, హిందువు, స్త్రీ, 44 సం॥లు, డో.నెం. 3-78, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. పీతాని వరలక్ష్మి, W/o. సత్యనారాయణ, హిందువు, స్త్రీ, 38 సం॥లు, డో.నెం. 21-8-11/ఎ, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku-534211

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 363/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Midde Bhanumathi and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. మిద్దే భానుమతి, W/o. నాగేంద్రప్రసాద్, హిందువు, స్త్రీ, కంతేరు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం.
2. కట్టా పద్మావతి, W/o. వెంకటేశ్వరరావు, హిందువు, స్త్రీ, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku-534211

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 348/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Veligatla Venkata Lakshmi and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. వెలిగట్ల వెంకటలక్ష్మి, W/o. ప్రసాద్, హిందువు, స్త్రీ, 38 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. పీతాని సత్యనారాయణ, S/o. గాంధీ, హిందువు, పురుషుడు, 42 సం॥లు, కాజా పడమర, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku-534211

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 594/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Arepalli Udaya Lakshmi and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. ఆరేపల్లి ఉదయలక్ష్మి, W/o. కృష్ణ రామ మోహనరావు, హిందువు, స్త్రీ, 55 సం॥లు, డో.నెం. 25-6/1బి, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. వేముల వెంకటలక్ష్మి, W/o. వర్ధనరావు, హిందువు, స్త్రీ, 50 సం॥లు, బి.సి. ట్యాంకు వీధి, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku-534211

ప్రకటన
మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
O.S.No.361/2014

Between:
వాది: సత్తి షర్మిలా రాణి, మైనర్ గార్డియన్, తల్లి పుష్పావతి
మరియు
ప్రతివాదులు: సత్తి శ్రీనివాసరెడ్డి వగైరా
6వ ప్రతివాది: కర్రి తనుజా, W/o. గోపాలకృష్ణ రెడ్డి, D.No.2-112, నత్త రామేశ్వరం, పెనుమంట్ర మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534124.
7వ ప్రతివాది: సత్తి లక్ష్మి, W/o. గంగిరెడ్డి, D.No.3-3, జుత్తిగ, పెనుమంట్ర మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534124.
8వ ప్రతివాది: వెలగల వెంకటలక్ష్మి, W/o. వీర వెంకటరెడ్డి, పెంటపాడు, పెంటపాడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534166.

పై నెంబరు దావా గ్రంధమునందు శ్రీ కోర్టు వారి ఊత్తర్వుల ప్రకారము మీకు ఎన్నిసార్లు దావాలో సమన్లు పంపించిననూ అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా నోటిస్లు అమలు నిమ్మిత్తము **ది. 28-11-2023 సం॥రం తేదీనకు వాయిదా వేసినారు. ఆరోజు ఉదయము గం॥ 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చు కోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

//BY ORDER//
కొండూరి అనంత పద్మనాభం,
ఇందుకూరి వెంకట నరసింహరాజు,
వాది తరపు న్యాయవాదులు, తణుకు
ది. 14-11-2023 సెల్:948193227

మహారాజశ్రీ ఏలూరు IInd Addl. District Judge, Eluru, W.G.Dt.,
M.V.O.P. No. 475/2022

Between:
Kurcheela Hanumantha Rao ...Petitioner
AND
Tanagala Shiva Sanar & Others
...Respondents

1st Respondent: Tanagala Shiva Sankar, S/o. Venkateswara Rao, Hindu, Male, age 29 years, Driver of Tipper Lorry bearing No. AP 37 - TA - 1314, Ramalayam Veedhi, Aswaraopeta Village & Mandal, Badradri Kothagudem District, Telangana State.

2nd Respondent: Yellamelli Hari Krishna, S/o. Kondayya, Hindu, Male, Owner of Tipper Lorry bearing No. AP 37 - TA - 1314, Door No. 2-83/1, Arundhathi Street, Undrajavaram, West Godavari District, A.P.

పై నెంబరు 1వ రెస్పాండెంటు, 2వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసు పంపినా అమలు జరగనందున ఈ పబ్లికేషన్ ద్వారా కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేయుచున్నారు. **కావున 16-11-2023న** మీరు గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వాఇ ఎదుట స్వయంగా హాజరై సమాధానం తెలుపుకొనగలరు. అట్లు జరగని యెడల మీ పరోక్షమున తీర్మానం జరుపబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గాడిల్లి ఉగ్రనరశింహారావు, BA, BL
గాడిల్లి ఎల్.ఎన్.ఎస్.సూర్యతేజ, B.Tech, BL
పిటీషనర్లు తరుపు అడ్వకేట్స్, ఏలూరు
ఏలూరు, 15-10-2023

మహారాజశ్రీ ఏలూరు IInd Addl. District Judge, Eluru
M.V.O.P. No. 474/2022

Between:
Kurcheela Gangaratnam ...Petitioner
AND
Tanagala Shiva Sanar & Others
...Respondents

1st Respondent: Tanagala Shiva Sankar, S/o. Venkateswara Rao, Hindu, Male, age 29 years, Driver of Tipper Lorry bearing No. AP 37 - TA - 1314, Ramalayam Veedhi, Aswaraopeta Village & Mandal, Badradri Kothagudem District, Telangana State.

2nd Respondent: Yellamelli Hari Krishna, S/o. Kondayya, Hindu, Male, Owner of Tipper Lorry bearing No. AP 37 - TA - 1314, Door No. 2-83/1, Arundhathi Street, Undrajavaram, West Godavari District.

పై నెంబరు 1వ రెస్పాండెంటు, 2వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసు పంపినా అమలు జరగనందున ఈ పబ్లికేషన్ ద్వారా కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేయుచున్నారు. **కావున 16-11-2023న** మీరు గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వాఇ ఎదుట స్వయంగా హాజరై సమాధానం తెలుపుకొనగలరు. అట్లు జరగని యెడల మీ పరోక్షమున తీర్మానం జరుపబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గాడిల్లి ఉగ్రనరశింహారావు, BA, BL
గాడిల్లి ఎల్.ఎన్.ఎస్.సూర్యతేజ, B.Tech, BL
పిటీషనర్లు తరుపు అడ్వకేట్స్, ఏలూరు
ఏలూరు, 15-10-2023